"రండి—రండి, మారకరారు మహామహావులు." అంటూ ఆహ్వానించాడు రంగారావుని, రాధయ్య.

జవాబుగా చిరునవ్వు నవ్వాడు రంగారావు, రాధయ్య మాటల్లో హేళన గమనించి కూడా.

"మంగా! రంగారావు వచ్చాడు కాఫీ పట్రా!" భార్యను కేకేసి చెప్పాడు రాధయ్య.

"వద్దులే బావా! తాగే వచ్చాను" మొహమాట పడుతు అన్నాడు.

"రాక రాక వచ్చావు ఏదో మర్యాద" ఫక్కున నవ్వాడు రాధయ్య.

"ఏం చెయ్యమంటావు? పిల్ల పెళ్లి చెయ్యమని ఇంట్లో ఒకటేపోరు. బడిపంతుల్ని నేనెక్కడ పొయ్యమంటావు వేలకి వేలు కట్నాలు? అందుకే వున్న అర ఎకరం అమ్మి పదివేలు రెడీగా పెట్టుకున్నాను. మరి నీ అభిప్రాయం కూడా చెబితే బావుంటుంది." రంగారావు అన్నాడు.

"ఏం చెప్పమంటావు? మావాడికి కనీసం పాతికవేలు కట్నం అయినా తీసుకుని తీగాల్సిందే అని మా ఆవిడ పట్టుపట్టింది. వాడికేమో ఓ స్కూటర్ అయినా, కారు అయినా యిచ్చే తాహతు

## ● బద్దేపూడి సుధారాణి

# "ఆశ"

ఉభయులిద్దరు కాఫీ త్రాగటం పూర్తి అయింది.

"ఏదో పెద్ద పనిమీదే వచ్చినట్లున్నావు?" ఆలస్యాన్ని భరించలేనట్టు, అతని రాకకి కారణమేమిటో తెలుసుకోవాలని, కుతూహలం చంపుకోలేక అడిగాడు రాధయ్య.

"ఏం చెయ్యమంటావు? వున్న అర ఎకరం పొలం అమ్మేశాను."

"అరే, అదెప్పుడూ? నాకు తెలియలేదే?" అదేదో సంతోష వార్తవింటున్నట్టు ఉత్సాహంగా అడిగాడు రాధయ్య.

గల మావగారు రావాలని మా అమ్మ కోరిక."

"అదేమిటి బావా! మరీ అంతపెద్ద కోరికలమీద ఉన్నావు. మీవాడు చదివింది పెద్దచదువులేంకాదు. చేసే ఉద్యోగమూ చిన్నదేను. ఆస్తిపాస్తులు కూడా లేవు." రంగారావు అన్నాడు.

"ఏమిటోయ్! అట్లా అంటావూ, ఇవాళ కలెక్టరాఫీసులో నాకొడుకు గుమాస్తాయే, రెపువాడే,కలెక్టర్ అవుతాడేమో! ఎవరి అదృష్టాలు ఎట్లా వున్నాయో ఎట్లా చెప్పగలం? అందులో మా వాడిలో కలెక్టర్‌కి వుండాల్సిన తీవి దర్జా

వున్నాయి." రాధయ్య గర్వంగా చెప్పాడు.

"కారునలుపు, పళ్లెత్తుకళ్ళకిభూతద్దాల జోడు. గట్టిగా గాలివీస్తే పడిపోయేలా వుండే. నీకొడుకు గురించి నీవు చెప్పు కోవాల్సిందే గొప్పలు" అనుకున్నాడు రంగారావు.

"బావా! అమ్మాయిని చూశావుకదా! పచ్చటి పసిమిఛాయ చదువు, సంగీతం, రెండూ వున్నాయి. లేనిది డబ్బు ఒక్కటే, అయినా డబ్బుదే ముంది? ఇవాళ వుంటుంది రేపు పోతుంది. మాట మంచితనం కావాలి బావా? అదొక్కటే శాశ్వతంగా నిలిచేది, నీవు మరీఅందలం ఎక్కి కూర్చున్నావు. పదివేలు ఇస్తానన్నానుకదా! తీసుకో, ఆ కల్యాణం కాస్తా జరిపించేద్దాం." రంగారావు ప్రాధేయపూర్వకంగా అడిగాడు.

"మీ అమ్మాయి రంభలా వున్నా, అందచందాలు కొరుక్కు తింటాముటయ్యా. నీ చాదస్తంకాని, డబ్బులో వుందయ్యా, అందం, చందం, సుఖం, సంతోషం. ఇంకా పూర్వ పద్ధతుల్లో మాట్లాడితే ఎట్లా? ఈ రోజుల్లో కావల్సింది మాటకాదు, మూట" రాధయ్య చిరునవ్వుతో అన్నాడు.

"బావా! నిన్ను నేను ఇంత బ్రతిమాలాల్సిన పని వస్తుందనుకోలేదు. చిన్నప్పటి నుండి ఒకరికొకరం బాగా తెల్సిన వాళ్ళం. నీవుఅంత పట్టుదలగావుండటం నాకు చాలా బాధగావుంది." రంగారావు అన్నాడు.

"నీవేమైనా చెప్పు. పాతిక వేలు యివ్వు, మీ అమ్మాయిని కళ్ళ కద్దుకొని చేసుకుంటాం. ఇదే నా ఆఖరిమాట" ఖచ్చితంగా తేల్చి చెప్పాడు రాధయ్య.

"అంతేనా బావా?"

"అంతే."

వుసూరుమంటూ ఇంటికి ప్రయాణమైనాడు రంగారావు.

* * *

"ఏమండీ! పాపం రంగారావు అంతగా బ్రతిమాలుతుంటే, పదివేలు యిస్తానని, ఇంకా పట్టుదలగా మాట్లాడతారేమిటి? అదిగాక మొన్న వచ్చిన నాలుగు సంబంధాల వాళ్ళు, రెండు మూడు వేలకి మించి యివ్వనన్నారు కదా!" రాధయ్య భార్య మంగ మెల్లగా అన్నది.

"నోరుముయ్! ఎవరైనా వింటే పరువు పోతుంది. రంగారావు పదివేలు ఇస్తానని బ్రతిమాలుతున్నాడు కదా! ఇంకొంచం బెట్టు చేస్తే ఇంకో ఐదారు వేలన్నా బయట పెడతాడే. కొంపాగోడు అమ్మి అయినా ఇస్తాడు. అందరం ఒక ఊరివాళ్ళం. పిల్ల పరాయిచోటుకి పోయే పనిలేదు. పరాయి తావైతే దూర బారమవుతుందని ఒక్కగానొక్క పిల్లకదా! అని ఆలోచిస్తున్నాడు. మళ్ళీ బ్రతిమాలి ఇంకో అయిదారు వేలన్నా యిస్తామని అడగటానికి వస్తాడు రంగారావు, చూస్తుండు" రాధయ్య భార్యకి ధైర్యం చెప్పాడు.

ఆ సాయంత్రమే ఓ అమ్మాయిని వెంటబెట్టుకుని వచ్చాడు రాధయ్య కొడుకు. రాధయ్య ఆ అమ్మాయి ఎవరా? అని ఆలోచిస్తున్నాడు. మంగ కూడా వింతగా చూసింది.

"ఎవరమ్మా నీవు ?" మంగ పలక రించింది ముందు.

"మీ కోడల్ని", ఆ అమ్మాయి చిరు నవ్వుతో సమాధానం ఇచ్చింది.

"ఏమిటి నీవనేది ?" రాధయ్య కళ్లు పెద్దవిచేసి అడిగాడు.

"అవును నాన్నా ! ఈ అమ్మాయి మీ కోడలే. ఇవాళ రిజిష్టర్ మ్యారేజి చేసుకున్నాం. ఈ అమ్మాయి మా ఆఫీసులో టైపిస్టు. మేమిద్దరం ప్రేమించి పెళ్ళి చేసుకున్నాము. అన్యకులస్థురాల్ని పైసా కట్నం కూడా లేకుండా చేసుకున్నందుకు, మా ఆఫీసర్సు అందరూ నన్ను అభినందించారు." కొడుకు గర్వంగా చెప్పాడు.

"అదేమిటిరా ! మాతో మాట మాత్రమైనా చెప్పకూడదుట్రా !" తల్లి అడిగింది.

"మీరు కట్నాల సమస్యతో, ఆడ పిల్లల తండ్రులని ఇంటిచుట్టూ తిప్పుకుని వాళ్ళని కాదనటం, వాళ్ళు బాధ పడటం నేను సహించలేకపోయాను. క్షమించండి." కొడుకు, కోడలు పాదాభి వందనం చేస్తుంటే నోట మాట రాక బొమ్మలా కూర్చున్నాడు రాధయ్య ! ఆయన కళ్ళముందు పదివేల రూపాయలు, పాతికవేల నోట్లు గిర్రున తిరిగి మాయమైనాయి.

అనామిక




రెండు కన్నీటి బొట్లు రాల్చాడు పాపం రాధయ్య....

వారం రోజుల తర్వాత, రంగారావు ఇంటినుండి పెళ్ళి పిలుపు వచ్చింది. రంగారావు అల్లుడు పోలీసాఫీసరట. ఎవరో చెప్పారు.

రాధయ్యకి మూర్ఛ వచ్చినంత పనైంది.

